batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

2 సెప్టెంబర్ 2026
బుధవారం

### పదివేలు లంచం తీసుకుంటూ

## ఏసీబీకి చిక్కిన ఎస్సై

వెబ్ డెస్క్, బతుకమ్మ : కుటుంబ కలహాల నేపథ్యంలో వచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేయకుండా లంచం తీసుకుంటూ ఓ ఎస్సై అవినీతి నిరోధక శాఖకు చిక్కారు.



02




# జగిత్యాల కమలంలో అసంతృప్తి సెగలు

BJP

02

- పార్టీ లైన్ దాటిన వారిపై చర్యలు తీసుకోకపోవడంతో బీజేపీలో అసంతృప్తి
- రాష్ట్ర నాయకత్వం తో తాడోపేడుకు సిద్ధమైన కషాయం క్యాడర్
- రేపు 500 వాహనాలలో రాష్ట్ర హై కమాండ్ చెంతకు..

జగిత్యాల, బతుకమ్మ:కట్టర్ పార్టీగా పెరుగడించిన కమలం పార్టిలో లీడర్లే గీత దాటితే చర్యలు తీసుకోరా.. రాష్ట్రస్థాయి పోస్టులలో ఉంటూ జాతీయ పార్టీకి చెడ్డ పేరు తెస్తున్న, పార్టీ లైన్ దాటిన, ప్రత్యర్థి పార్టి లీడర్లతో రాసుకు పుసుకు తీరుగుతున్న యాక్షన్ తీసుకోకపోవ డంపై పార్టి క్యాడర్ లో అసంతృప్తి సెగలు వెల్లువెత్తున్నాయి. ఈ విషయంలో ఏకంగా రాష్ట్ర నాయకత్వంకు ఫిర్యాదు చేసినా స్పంధించకపోవడంతో అది నాయకత్వంతో తాడో పేడో తేల్చుకునేందుకు కాషాయ పార్టీ నేతలు బుధవారం చలో హైదరబాద్ కు పిలుపునిచ్చారు. ఈ వ్యవహారం జగిత్యాల బిజేపిలో ప్రధానంగా నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ లో కలకం రేపుతోంది.

జగిత్యాల జిల్లా కమలం పార్టిలోలో కొంతకాలంగా కొనసాగుతున్న పార్టీ అంతర్గత వ్యవహారం ఇప్పుడు బీజేపీ రాష్ట్ర నాయకత్వం వద్దకు చేరే పరిస్థితి కనిపిస్తోంది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలతో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్ కుమార్, జిల్లా నాయకుడు ముదుగంటి రవీందర్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు మోరేపల్లి సత్యనారాయణపై ఇప్పటికే రాష్ట్ర నాయకత్వానికి పలుమార్లు అధికారికంగా ఫిర్యాదులు వెళ్లినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. బల్దియా ఎన్నికల తరువాత జరిగిన వరుస ఘటనల నేపథ్యం అందుకు కారణం. జగిత్యాల నియోజకవర్గ నాయకురాలు భోగ శ్రావణి ఇంటిపై దాడి ఘటన, నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురికి వ్యతిరేకంగా నిర్వహించినట్లు చెబుతున్న మీడియా సమావేశాలు, అలాగే జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో మోరెపల్లి సత్యనారాయణకు ఉన్న సన్నిహిత సంబంధాలు, కాంగ్రెస్ పార్టీకి సహకరిస్తున్నారనే ఆరోపణలు ప్రధానంగా రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లిన అంశాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇన్ని ఫిర్యాదులు వెళ్లినప్పటికీ ఇప్పటివరకు రాష్ట్ర నాయకత్వం నుంచి ఎలాంటి స్పష్టమైన చర్యలు లేకపోవడంపై పార్టీ కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు సమాచారం. మరోవైపు తమ కార్యక్రమాల వెనక కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఉన్నారని సురభి నవీన్ పార్టీ శ్రేణులకు, స్థానిక మీడియాకి బహిరంగంగా వివరించడం మరింత చర్చకు దారి తీసింది.

### కాంగ్రెస్ 'ఆరు గ్యారెంటీలు'

## పచ్చి మోసం..

- దేవుడి సాక్షిగా ఒట్టేసి ప్రజలను వంచించిన రేవంత్
- నెల అన్నారు..100 రోజులన్నారు.. 1000 రోజులు కావస్తున్నా అమలు ఊసేలేదు
- ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలను వెంటనే చెల్లించాలి.
- రైతులు, మహిళలు, యువతను నట్టేట ముంచిన కాంగ్రెస్ సర్కార్.
- కాంగ్రెస్ మోసాలపై ఉద్యమ కార్యాచరణ..నియోజక వర్గవ్యాప్తంగా పోరాటాలకు పిలుపు

- ప్రజా భాగస్వామ్యంతో సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తాం.
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



భీమ్ గల్, బతుకమ్మ :రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో దేవుడిపై ఒట్టు వేసి ఇచ్చిన 'ఆరు గ్యారెంటీలు', 420 హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను తీవ్రంగా వంచించిందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

05

### నేడు నిజాంసాగర్ నుంచి

## సాగునీటి విడుదల

నిజాంసాగర్ , బతుకమ్మ : నిజామాబాద్ ఉమ్మడి జిల్లా వరప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదలకు రంగం సిద్ధమైంది. ఈ నెల 2న ప్రాజెక్టు గేట్లను ఎత్తి సాగునీటిని విడుదల చేస్తామని అధికారులు తెలిపారు. ప్రాజెక్టు సామర్థ్యం 17.802 టీఎంసీలు కాగా, ప్రస్తుతం రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటిమట్టం 1405.00 ఘనపుటడుగులు కాగా ప్రస్తుతం 1401.74 ఘనపుటడుగులతో 13.367 టీఎంసీల నీరు నిల్వ ఉందని అధికారులు తెలిపారు. గత సంవత్సరం ఇదే రోజు 14.810 టీఎంసీలు నీరు ఉండేదని తెలిపారు. గత 24 గంటలుగా 211 క్యూసెక్కుల వరద వస్తుందని తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 1 గంటకు నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి వానకాలం పంటలకు సాగునీటి అవసరాల నిమిత్తం ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేయడం జరుగుతందని తెలిపారు. ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందు వల్ల రైతులు, పశువుల కాపర్లు, మత్స్యకారులు, సాధారణ ప్రజలు పరివాహక ప్రాంతాల్లోకి వెళ్లొద్దని సూచించారు. ఈ విషయంలో స్థానిక అధికారులు అప్రమత్తం చేయాలని సూచించారు.

### భారీ పీడీఎస్ బియ్యం

## అక్రమ రవాణా పట్టివేత

310 క్వింటాళ్లు సీజ్



02

బతుకమ్మ భిక్కనూరు :కామారెడ్డి జిల్లాలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసిన అధికారులు. భిక్కనూర్ మండల శివారులోని 44వ జాతీయ రహదారిపై సివిల్ సప్లై పోలీస్ శాఖ సంయుక్తంగా తనిఖీలు మంగళవారం నిర్వహించారు.తనిఖీల్లో భాగంగా అనుమానాస్పదంగా వెళ్తున్న లారీని ఆపి సోదా చేయగా అందులో అక్రమంగా తరలిస్తున్న భారీ మొత్తంలో పీడీఎస్ బియ్యంబయటపడింది. లారీలో 310 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు అధికారులుగుర్తించారు.

# జగిత్యాల కమలంలో అసంతృప్తి సెగలు

జగిత్యాల జిల్లాలో బిజెపిలో అసమ్మతి క్యాడర్ ను పెంచిపోషించడం పై కమలనాథులు పార్టీ హై కమాండ్ పై గుర్రుగా ఉన్నారు. బండి భగీరథ్ ఉదంతం అనంతరం జరిగిన పోస్టర్ ల వివాధం కు ప్రధానంగా చర్చనీయంగా మారిన విషయం తెలిసిందే. ఓకప్పటి కరీంనగర్ పూర్వపు జిల్లాలోని నూతన జగిత్యాల జిల్లాలో బిజెపి క్యాడర్ లో గ్రూప్ రాజకీయాలను ప్రోత్సహించడంపై లీడర్,క్యాడర్ ల మద్య గ్యాప్ కు కారకులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నలు తలెత్తాయి.దీంతో ఇక రాష్ట్ర నాయకత్వానికి తమ అసంతృప్తిని నేరుగా తెలియజేయాలని నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ శ్రేణులు నిర్ణయించినట్లు తెలుస్తోంది. రేపు సుమారు 500 కార్లతో రాష్ట్ర నాయకత్వాన్ని కలిసి,ఇప్పటికే చేసిన ఫిర్యాదులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అంటూ అడిగేందుకు పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తల కంటే పార్టీ వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులకే ప్రాధాన్యత ఇస్తే క్షేత్రస్థాయిలో పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని పలువురు బీజేపీ నాయకులు,కార్యకర్తలు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది. ఫిర్యాదులపై రాష్ట్ర నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? 500 కార్లతో జరగనున్న ఈ కార్యక్రమం తర్వాత బీజేపీలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయి? అనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

## పోలీస్ అమరవీరుల కుటుంబాలకు

# ఫ్యామిలీ కార్డ్ పంపిణి చేసిన సీపీ

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నక్సలైట్ల కాల్పుల్లో వీరమరణం పొందిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు పోలీసు కమిషనర్ సాయిచైతన్య టీజీ వీర్ ఫ్యామిలీ కార్డులు పంపిణీ చేశారు. మంగళవారం పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో సీపీ సాయిచైతన్య నిజామాబాద్ జిల్లా నుండి గతంలో నక్సలైట్ల కాల్పుల్లో 14 మంది పోలీస్ సిబ్బంది వీరమరణం పొందిన కుటుంబ సభ్యులకు తెలంగాణ వీర్ ఫ్యామిలీ కార్డ్ లను అందజేశారు.




# భారీ పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా పట్టివేత

స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ సుమారు రూ.9 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. అక్రమ రవాణాకు ఉపయోగించిన లారీని సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉండగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# పదివేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్సై

హైదరబాద్ సిటి రెంజ్ 1 ఏసీబీ అధికారుల కథనం ప్రకారం మంగళవారం హైదరబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని గోల్కొండ జోన్ ల గల టోలి చౌక్ పోలిస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆర్.పాండు నాయక్ రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండేడ్ గా పట్టుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ కాలనీకి చెందిన కుటుంబంలో జరిగిన గోడవలో తల్లి కొడుకు పై ఫిర్యాదు చేసింది. ఫిర్యాదుపై కేసు నమోదు చేయకుండా ఉండాలంటే, పాస్ పోర్ట్ సీజ్ చేయవద్దంటే రూ.10 వేల లంచం ఇవ్వాలని ఎస్సై డిమాండ్ చేశాడు. దీంతో భాధితుడు ఏసీబీని అశ్రయించడంతో వారు ఎస్సై పాండు నాయక్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోని నాంపలి ఎసిబి కోర్టులో హాజరు పరిచారు.

## జర్నలిస్టులకు ఇంటి స్థలానికి కేటాయించాలనీ

# స్థానిక ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు



బతుకమ్మ,ఇందల్వాయి :ఇందల్వాయి మండల కేంద్రానికి చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పత్రికలలో పనిచేస్తున్న 13 మందికి ఇంటి స్థలాలు కేటాయించాలని ఇందల్వాయి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దేగం నరసయ్య ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రేట్లపల్లి భూపతిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో కలిసి పత్రం అందజేయడం జరిగింది, దీనికి స్పందించిన స్థానిక ఎమ్మెల్యేకు జర్నలిస్టుల తరఫున ధన్యవాదాలు తెలుపడం జరిగింది, తమ సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామి ఇవ్వడం జరిగింది, పత్రిక రంగం అనేది చాలా విలువైందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దేగం నరసయ్య, ప్రధాన కార్యదర్శి కుప్పరియాల శ్రీధర్, కోశాధికారి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు శ్రీపతి జితేందర్, గౌరవ అధ్యక్షులు నయీమ్, కార్యదర్శి పూజ్యం రవికుమార్, ప్రెస్ క్లబ్ ఇన్చార్జి వైకుంఠం, చీఫ్ అడ్వైజర్ రాజేందర్, అడ్వైజర్స్ మధుసూదన్ రెడ్డి, నర్సింలు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, మెండే అశోక్, జెగ్గ రాములు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



## బాలల భవిష్యత్‌కు

# బాసటగా నిలుస్తాం..

### సీనియర్ సివిల్ జడ్జి నీలిమా ముద్దసాని

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ ముద్దసాని నీలిమ నిజామాబాద్ నగరంలోని నాగారంలో గల ప్రభుత్వ బాలుర పరిశీలక గృహాన్ని మంగళవారం సందర్శించారు. గృహం సువరింటెండెంట్ నాగేశ్వర్ రావు ను అడిగి బాలల స్థితిగతులను గూర్చి వాకబు చేశారు. ఎవరిపైన ఏయే క్రిమినల్ కేసులు ఉన్నాయో తెలుసుకున్నారు. ఈ సందర్బంగా జడ్జి నీలిమ బాలలతో మాట్లాడుతూ ఆడుతుపాడుతూ చదువుకే సమయంలో నాలుగు గోడల మధ్య ఉండటం ఏరీత్యా చూసిన సబబుగా లేదని అన్నారు. మీ కుటుంబ పరిస్థితులా.. సామాజిక నేపద్యమా.. అనుకోని పరిస్థితులా.. ఏమైనా వాటిని అదిగమించి ఎదగాల్సిన వయసులో గృహంలో బందీలుగా ఉండటం బాధకరమేనని పేర్కొన్నారు. మీ కోసం స్వేచ్ఛ జీవితం ఎదురు చూస్తోందని..ఎదురెల్లి చదువుతో ఒక బంగారు భవిష్యత్ ను నిర్మించుకోవచ్చని ఉద్బోధించారు. న్యాయ వ్యవస్థ, ప్రభుత్వం, పోలీసులు అనే మూడు అధికార వ్యవస్థలు వెన్నుదన్నుగా మీ వెంట నిలుస్తాయని జడ్జి నీలిమ బాలలకు తెలిపారు. చట్టం రక్షణనిస్తుందని అవసరమైతే అమ్మలాగా దండిస్తుందని తెలుపుతూ దండనకు గురవుతారా... గురుతర బాధ్యతలు గుర్తుంచుకుని గుమ్మనంగా చదువుకుని విశాల ప్రపంచంలో విహరిస్తారా.. అంటు సుతిమెత్తగా బాలలకు చురకలంటించారు. అమ్మలా.. వస్తాను.. మీ అవసరాలు గుర్తిస్తాను. మీలో మార్పుకు చోదక శక్తిని అవుతాను అంటు బాలల బాషలోనే భరోసానిచ్చారు.జాతీయ న్యాయసేవల అధికార సంస్థ నాల్సా, రాష్ట్ర న్యాయసేవల సంస్థ, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ మూడు సంస్థల మధ్య మీ మార్గం సురక్షితమేననీ, మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటామని కాపాడుకునే క్రమంలో మీ నడవడిక సరైన తోవలో ఉండాలని అకాక్షించారు. పిల్లలను వెంటేసుకుని వంట గదులను.. వంట సామాగ్రిని తనిఖీ చేస్తు.. మీ ఆరోగ్యం ఇక్కడే సుమా అంటు పుష్టికరమైన ఆహారం తినాలని సూచించారు. అప్పుడప్పుడు వస్తాను.. మీ గురించి ఆరా తీస్తాను. ఆందోళన చెందవద్దు అంటు.. మీలో మార్పుకోసం అమ్మలా.. ఎదురు చూస్తానంటూ వీడ్కోలు తీసుకున్నారు జడ్జి నీలిమ.



బతుకమ్మ

2 సెప్టెంబర్ 2026 బుధవారం

# అంధుల ప్రత్యేక పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని తారకరామనగర్ లో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అంధుల ప్రత్యేక పాఠశాల భవనాన్ని రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ప్రారంభించారు. అనంతరం అంధుల ఆరాధ్య దైవం లూయీ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల భవనం కలియతిరిగారు. భవనంలోని వంటగది, అంధ విద్యార్థులకు ఏ విధంగా విద్యార్థులకు బోధిస్తున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అంధ విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ఏ విధంగా ఇస్తున్నారో శిక్షకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మామూలు విద్యార్థులకు విద్యా బోధించడం అనేది అతి కష్టమైన పరిస్థితులో జరుగుతుందన్నారు. అలాంటిది 1999 నుండి అంధ విద్యార్థులను అక్కున చేర్చుకొని వారి భవిష్యత్తు తీర్చిదిద్దే దిశగా స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి, కార్యదర్శి ఎస్. సిద్దయ్య, ఉపాధ్యాయ సిబ్బంది చేస్తున్న కృషి వర్ణనాతీతమన్నారు. మామూలు విద్యార్థులతో సమానంగా ఎస్ ఎస్ సి పరీక్షలు రాసే విధంగా సహకరించాలని స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య కోరడం వారికి దివ్యాంగ విద్యార్థుల పట్ల వున్న శ్రద్ధ తెలుస్తోందన్నారు. తన వంతు బాధ్యతగా



జిల్లా కలెక్టర్, విద్యాశాఖ, ఆయా అధికారులతో పాటు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం విద్యార్థుల ఉన్నతి కోసం అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇంటిగ్రేటెడ్ పాఠశాలల, మోడల్ స్కూల్స్ ఇలా చాలా రకాలుగా పాఠశాలలను ఓపెన్ చేయడం జరుగుతుందని చెప్పారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారిని సౌందర్య మాట్లాడుతూ స్నేహ సొసైటీ విద్యార్థులు వారికి అందిస్తున్న శిక్షణ ద్వారా వారు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో సైతం గుర్తింపు తెచ్చారన్నారు. ఇదే పాఠశాలలో చదువుకొని మరింత మంది దివ్యంగ, అంధ విద్యార్థులు ఉన్నతి కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఒక భాగమైన మలేరియా శాఖలో విధులు నిర్వర్తిస్తున్న నాంపల్లి రజిని తోటి విద్యార్థుల కోసం 50 వేల విరాళం ఇచ్చే స్థాయికి



ఎదిగింది అంటే ఎంత నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తున్నారు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథులుగా విచ్చేసిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దాసరి విజయనంద రావు, దారం గంగాధర్, డాక్టర్ సవిత రాణి, సెర్ల దయానంద్, తాటి సుధాకర్ పలువురిని శాలువాలు జ్ఞాపకలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కేశ వేణు, వయోజన విద్య ఉపసంచాలకులు పురుషోత్తం, 18వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి రమేష్, ఏఎంసి చైర్మన్ ముప్పగంగారెడ్డి, అమృతపూర్ గంగాధర్, మూత జనార్దన్ ఖ్యాతం హనుమాన్లు, గూడ శ్రీనివాస్ రెడ్డి, జలంధర్ కనకయ్యలు పాల్గొన్నారు. అంధ విద్యార్థులు, అంద విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

# కేసీఆర్ నామస్మరణ, విమర్శలు మాని ఇచ్చిన హామీలు అమలు చేయండి

**ప్రతిపక్ష నేతగా కేసీఆర్ దిశానిర్దేశంలోనే ప్రజా పోరాటాలు.**

**బీఆర్ఎస్ కట్టిన బ్రిడ్జిలకే రిబ్బన్ కటింగ్ తప్ప రేవంత్ చేసిందేమీ లేదు**

**మూసి పై కట్టిన బ్రిడ్జి ప్రారంభించి మూసి కంటే కంపుగా మాట్లాడిన రేవంత్**

**కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, భూదందాలపై రాజీలేని పోరాటం**

**ఫ్యూచర్ సిటీ పేరుతో వేల ఎకరాల దోపిడిలి**

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి.**



నిజామాబాద్ ప్రతినిధి, బతుకమ్మ :సీ.ఎం రేవంత్ రెడ్డి నిత్యం కేసీఆర్ నామస్మరణ, ఆయనపై విమర్శలు చేయడం మానీ, ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి సారించాలని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి హితవు పలికారు.
మంగళవారం నింబచల లక్ష్మినృసింహా స్వామీ కొండపై కాంగ్రెస్ బాకీల కార్డును రిలీజ్ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ కేసీఆర్ గ ప్రజలకు ఏమీ చేయలేదని, రాజీనామా చేయాలని ముఖ్యమంత్రి మాట్లాడటం ఆయన అవివేకానికి నిదర్శనమని మండిపడ్డారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మూసీ నదిపై తాము నిర్మించిన వంతెనను నిన్న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని, కేవలం రిబ్బన్ కటింగ్‌లు చేస్తూ బీఆర్ఎస్ పనులను తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.అభివృద్ధి గురించి మాట్లాడకుండా అక్కడ కూడా మూసీ కంటే కంపు నోరుతో కేసీఆర్‌పై విషం కక్కేందుకే సమయం కేటాయించారని ఎద్దేవా చేశారు.
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి నాయకత్వంలో క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగిస్తున్నామని వేముల స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ గారు 100% సంపూర్ణ బాధ్యతతో వ్యవహరిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ మేధోమథనం, వ్యూహాత్మక దిశానిర్దేశం ప్రకారమే పార్టీ నేతలు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్నారని పేర్కొన్నారు.
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను బీఆర్ఎస్ ఎండగడుతోందని వేముల అన్నారు.
సీ. ఎం , వారి కుటుంబ సభ్యుల అవినీతి, భూ ఆక్రమణలపై నిరంతరం పోరాటం సాగిస్తమన్నారు.'హైడ్రా' పేరుతో సాగిస్తున్న అరాచకాలు, మూసీ ప్రక్షాళన పేరుతో జరుగుతున్న భారీ అవినీతిని ప్రశ్నిస్తున్నాం. లగచర్లలో రైతుల భూములను అన్యాయంగా లాక్కోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ప్రతిష్టాత్మక ఫార్మాసిటీని రద్దు చేసి, 'ఫ్యూచర్ సిటీ' పేరుతో 14,000 ఎకరాల విలువైన భూములను అమ్ముకునేందుకు జరుగుతున్న కుట్రలను ప్రజల ముందు ఉంచుతున్నామన్నారు. మంత్రి కొండా సురేఖ కుమార్తె సుష్మిత వెల్లడించిన రూ. 200 కోట్ల భూ ఆక్రమణల ఉదంతంతో సహా కాంగ్రెస్ నాయకుల అక్రమాలను నిలదీస్తున్నామన్నారు.
నిరుద్యోగులు, పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలపై అండగా నిలబడి పోరాడుతున్నామని,
సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ప్రతిపక్షాలపై నిరాధార ఆరోపణలు, దూషణలు మాని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధి చూపాలని డిమాండ్ చేశారు. నిత్యం కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకుంటే, ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పి మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తారని వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

### కవిత వాఖ్యలపై ప్రశాంత్ రెడ్డి కామెంట్స్......

కవిత ను కెసిఆర్ ను నేను కలపడానికి ప్రయత్నం చేసానా, విడగొట్టడానికి ప్రయత్నం చేసాన అనే విషయం కెసిఆర్ కు బాగా తెలుసునన్నారు.పార్టీ లైను దాటిన తర్వాతనే కెసిఆర్ కవిత ను పార్టీ నుండి సస్పెండ్ చేశారని,నేను మా తండ్రి వేముల సురేందర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీకి వ్యవస్థాపక సభ్యులమన్నారు. 2001 తెలంగాణ ఆవిర్భావానికన్న ముందే టిఆర్ఎస్ పార్టీలోమేము ఉన్నామని, బిఆర్ఎస్ అంటేనే ప్రశాంత్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి అంటేనే బిఆర్ఎస్ పార్టీఅని తెలిపారు. కవిత మధ్యలో వచ్చింద్రు మధ్యలో పోయింద్రన్నారు.
కాంగ్రెస్ పార్టీతో నేను మంతనాలు చేశానని అంటున్న కవిత... ఇప్పుడు కష్ట కాలంలో కేసీఆర్ వెంట ఉన్నది నేనా కవిత నా అని ప్రశ్నించారు.అసెంబ్లీలో, అసెంబ్లీ బయట, జిల్లాలో రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నది ప్రశాంత్ రెడ్డి నా లేక కవితన అని అన్నారు. నేను కాంగ్రెస్ లోని ఎవరితో మంతనాలు చేయలేదు అని లక్ష్మీనరసింహస్వామి సన్నిధానంలో ఉండి చెబుతున్న..కవిత కాంగ్రెస్తో మంతనాలు చేయలేదని చెప్పగలరా అని ప్రశ్నించారు.
కవిత రహస్యంగా కాంగ్రెస్ నాయకులతో మంతనాలు చేయలేదని చెప్పగలరా అని అన్నారు. నిరాధారణమైన ఆరోపణలు ఎవరి లాభం కోసం కవిత చేస్తున్నారో ప్రజలే గమనిస్తున్నారని అన్నారు.
స్వలాభం కొరకు వ్యక్తిగత ప్రతిష్టలు దెబ్బ తీసే విధంగా మాట్లాడడం కరెక్ట్ కాదని, నాపై నిరాధారమైన ఆరోపణలు చేసే హక్కు కవితకు లేదన్నారు.మొదటి నుంచి టిఆర్ఎస్ పార్టీకి వ్యవస్థాపక సభ్యులుగా ఉన్న జగదీశ్వర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి,హరీష్ రావు,మాలాంటి వాళ్లను కవిత టార్గెట్ చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ కు దగ్గరగా ఉన్న వారిని కవిత టార్గెట్ చేస్తుందని,ప్రత్యక్షంగా మా నాయకత్వాన్ని బలహీనపరిచి పరోక్షంగా అధికార పార్టీకి కవిత న్యాయం చేస్తుందని తెలిపారు.కవిత సభలో కన్నీళ్లు పెట్టుకోవడం రాజకీయంగా సింపతిని గేన్ చేయడానికి అని అర్థం అవుతుంది అది ఆమె విజ్ఞతకు వదిలేస్తున్నామన్నారు.
కవిత చేసే ఈ పనుల వల్ల కెసిఆర్ ఎంత మనోవేదనకు, మానసిక క్షోభ కు గురవుతున్నారో బిడ్డగా ఆమె ఆలోచించకపోవడం శోచనీయమ న్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్అలాంటి కేసీఆర్ పైన, కేటీఆర్, హరీష్ రావు ల పైన విమర్శలు చేయగా లేనిది మాపై చేయడం పెద్ద ఆశ్చర్యాన్ని కలిగించే విషయం కాదని, అయినా బాధగా అనిపించిందన్నారు.కవితను రెండుసార్లు ఎమ్మెల్సీగా చేయడంలో నా పాత్ర ఏందో కెసిఆర్ కు బాగా తెలుసునన్నారు.కవిత పై మొన్నటి వరకు కేసిఆర్ బిడ్డగా గౌరవం ఉండేదని, నిన్నటి మాటలతో ఆ గౌరవాన్ని కవిత పోగొట్టుకుందని స్పష్టం చేశారు.

# సీపీఎస్ అంతం . . . ఓపీఎస్ సొంతం

**కలెక్టరేట్‌లో టీజీఈజేఏసీ భాగస్వామ్య సంఘాల ఆధ్వర్యంలో నిరసన**



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో సీపీఎస్ రద్దు, ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై మంగళవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు నిరసన చేపట్టారు. ఈ నిరసనకు టీజీఈజేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో?జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ అధ్యక్షతన వహించగా, టీజీఈజేఏసీ భాగస్వామ్య సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, టీఎన్జీవో అన్ని యూనిట్ శాఖల అధ్యక్ష కార్యదర్శులు, అన్ని శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, అన్ని శాఖల ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, అంగన్వాడి, డీఆర్డీఏ, ఎస్ఈఆర్పీ, ఐకెపి ఉద్యోగులందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ ప్రసంగిస్తూ 2004 సంవత్సరం తదుపరి చేరిన ఉద్యోగులందరికీ గుదిబండల మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్) అంతమై పాత పెన్షన్ విధానం అమలయ్యేంత వరకు ఈ పోరాటాన్ని ఆపేది లేదన్నారు. పెండింగ్ సమస్యలపై టీజీఈజేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10వ తేదీన ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన మహాధర్నా కార్యక్రమానికి ఉద్యమ స్ఫూర్తితో తరలిరావాలని, సీపీఎస్ అంతం ఓపీఎస్ పంతం, పెండింగ్ సమస్యల పరిష్కారం కావాలని నినాదాలు చేశారు. ఈ సమావేశానికి టీజీఈజేఏసీ భాగస్వామ్య సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్, సహాధ్యక్షులు పెద్దోళ్ళ నాగరాజు, టిఎన్జీవో ఉపాధ్యక్షులు సంజీవయ్య, అతిక్ అహ్మద్, శివకుమార్, మాణిక్యం, అన్నీ శాఖల ఉద్యోగులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హెల్త్ కార్డులు జారీ చేయాలని డిప్యూటీ డైరెక్టర్ జిల్లా ట్రెజరీ అధికారికి విజ్ఞప్తి



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : గత నాలుగు నెలలుగా పెన్షన్ నుండి వైద్యం కొరకు ప్రభుత్వం 1.5% కోత విధించినా ఇంతవరకు హెల్త్ కార్డులు మాత్రం జారీ కాలేదని?దీనిపై వెంటనే చర్యలు చేపట్టాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ మంగళవారం డిప్యూటీ డైరెక్టర్ జిల్లా ట్రెజరీ అధికారికి విజ్ఞప్తి చేశారు. నూతన హెల్త్ కార్డులు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమైందని, కావాలని పెన్షనర్లు వేధిస్తుందని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈవీఎల్ నారాయణ అన్నారు. ట్రెజరీ అధికారులను కలిసిన వారిలో జిల్లా నాయకులు ప్రసాదరావు, రాజేందర్, మధుసూదన్, సాంబశివరావు, లక్ష్మణ్ తదితరులున్నారు.

## కామారెడ్డి జిల్లాలో పోలీస్ యాక్ట్ 30, 30(ఎ) అమలు

కామారెడ్డి, బతుకమ్మ:కామారెడ్డి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ 30, 30(ఎ) అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, తెలిపారు. పోలీస్ యాక్ట్ అమలులో ఉన్న కాలంలో అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు నిర్వహించరాదు అన్నారు. అనుమతి లేకుండా బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించరాదు అని తెలిపారు. ప్రజా ఆస్తులకు నష్టం కలిగించే ఎలాంటి చట్టవ్యతిరేక చర్యలకు తావులేదని ,ప్రజలు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలి అని కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరి సహకారం అవసరం అని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.



# బాన్సువాడలో ఇళ్ళపై రాళ్లలో దాడులతో కలకలం

వారం రోజులుగా ఇళ్లపై రాళ్లు.. భయాందోళనలో కోటగల్లి కాలనీవాసులు

రాత్రివేళల్లో గుర్తుతెలియని వ్యక్తులే వేస్తున్నారని అనుమానం

ఘటనాస్థలాన్ని పరిశీలించిన సీఐ తుల శ్రీధర్



బాన్సువాడ, బతుకమ్మ : బాన్సువాడ పట్టణంలోని కోటగల్లి కాలనీలో వారం రోజులుగా ఇళ్లపై రాళ్లు పడుతున్న ఘటనలు కలకలం రేపుతున్నాయి. రాత్రి వేళల్లో గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లు వేస్తున్నారనే ఆరోపణలతో కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు ఉన్న కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. స్థానికుల కథనం ప్రకారం.. రాత్రి సమయంలో అకస్మాత్తుగా ఇళ్లపై రాళ్లు పడుతున్న శబ్దాలు వినిపిస్తున్నాయి. కొన్ని ఇళ్లపై రాళ్లు పడటంతో పైకప్పులు, గోడలు, కిటికీలకు నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. చీకటిని ఆసరాగా చేసుకుని రాళ్లు వేసే వ్యక్తులు తప్పించుకుంటున్నారని కాలనీవాసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వరుసగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడంతో రాత్రి వేళల్లో బయటకు రావాలంటేనే ప్రజలు భయపడు తున్నారు. రాళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి?ఘటనలకు కారణం ఏమిటి? వీటి వెనుక ఎవరైనా వ్యక్తులు ఉన్నారా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో బాన్సువాడ పట్టణ సీఐ తుల శ్రీధర్ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. కాలనీవాసుల నుంచి వివరాలు సేకరించి, రాళ్లు పడుతున్న సమయం, దిశ, ఘటనలు చోటుచేసుకున్న ప్రాంతాలపై ఆరా తీశారు.

### అర్హులైన ప్రతి బీడీ కార్మికురాలికి

# "చేయూత పెన్షన్ " ఇవ్వాలి

దర్పల్లిలో సెప్టెంబర్ 5న, ధర్నాను విజయవంతం చేయాలి.

తెలంగాణ ప్రజల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రమేష్



ధర్పల్లి, బతుకమ్మ :అర్హులైన ప్రతి బీడీ కార్మికురాలికి "చేయూత పెన్షన్ " ఇవ్వాలని తెలంగాణ ప్రజల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రమేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడారు. చేయూత పెన్షన్ అర్హులందరికీ వెంటనే ఇవ్వాలని ఈనెల 5న, ధర్నాను చేపట్టినట్టు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమం లో భీడికార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాకముందు ఎన్నికల ముందు కెసీఆర్ ప్రభుత్వం బీడీ కార్మికులకు కటాఫ్ డేట్ పెట్టి రాకుండా బీడీ కార్మికుల పొట్ట కొట్టారని, తాము అధికారంకు రాగానే కటాఫ్ డేట్ ఎత్తివేసి ప్రతి బీడీ కార్మికురాలికి చేత ద్వారారూ. 4000 పెన్షన్ అందజేస్తామని చెప్పి, గెలిచినాక బీడీ కార్మికులకు మొండి చేయి చూపారని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా బీడీ కార్మికుల పరిస్థితిని పరిగణలోకి తీసుకొని వారికి ఎలాంటి ఆంక్షలు, కటాఫ్ డేటు లేకుండా అందరికీ చేయూత ద్వారా పెన్షన్ అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రెస్ మీట్ లో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కే రాజేశ్వర్, జిల్లా నాయకులు ఎస్ కిషోర్, తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ధర్పల్లి మండల కమిటీ అధ్యక్షులు ఆశన్న, సిపిఐ ఎంఎల్ మాస్ ల్యాండ్ డివిజన్ నాయకులు ఆర్ దామోదర్ లు పాల్గొన్నారు.


# రోడ్డు పక్కన గుట్టలుగా ప్రభుత్వ మందులు

### 2027 వరకు కాలం పరిమితి ఉన్నా చెత్తలో పారవేత








భిక్కనూర్, బతుకమ్మ : ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన ప్రభుత్వ మందులను నేషనల్ హైవే 44 రోడ్డు పక్కన నిరుపయోగంగా పారేయడం కలకలం రేపుతోంది. భిక్కనూరు మండలం సిద్ధరామేశ్వర్ నగర్ వజ్రా ఎంక్లేవ్ ఎన్ హెచ్ 44 హైవే పక్కన పెద్ద ఎత్తున టాబ్లెట్లను గుట్టలుగా పడేసి వెళ్లారు. వాటిలో కాల్షియం, విటమిన్ డి3, డైక్లోఫెనాక్ వంటి ఖరీదైన మందులు ఉన్నాయి. ఆశ్చర్యకరంగా వాటిపై కాలపరిమితి తేదీ 2027 వరకు ఉంది. అంటే ఇంకా ఏడాదిన్నర వరకు వాడుకోవచ్చు.ఇవి ప్రభుత్వ ఆసుపత్రులకు, పీహెచ్ సీలకు సప్లయ్ చేసే మందులేనని బాక్స్ లపై ఉన్న లేబుల్స్ చెబుతున్నాయి. ప్రజలకు ఉచితంగా ఇవ్వాల్సిన మందులను ఇలా చెత్తలో పారేయడం వెనుక ఎవరున్నారు? లెక్కల్లో చూపించి బయటకు తరలించారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విలువైన మందులను ఇలా రోడ్డు పక్కన పారేయడం ప్రభుత్వ సొమ్మును వృథా చేయడమేనని, దీనిపై జిల్లా వైద్యాధికారి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కవిత వ్యాఖ్యలు దొంగే దొంగ అన్నట్లుగా ఉన్నాయి..!

అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు టీఆర్ఎస్‌కు లేదు

బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి



నిజామాబాద్, బతుకమ్మ:నిజామాబాద్ టిఆర్ఎస్ సభలో కల్వకుంట్ల కవిత మాట్లాడిన మాటలు వింటుంటే దొంగే దొంగ అన్నట్లుగా,ఊరంతా దోచుకున్న వ్యక్తి ఊరి పెద్దకు నీతులు చెప్పినట్లు ఉందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దంపల్లి జ్యోతిలు తెలంగాణ రక్షణసేన అధినేత కల్వకుంట్ల కవిత చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో మాధవ్‌నగర్ ఆర్వోబీ పనులు ఎందుకు ప్రారంభం కాలేదని ప్రశ్నించారు. కేంద్రం నుంచి ఎంపీ ధర్మపురి అర్వింద్ నిధులు మంజూరు చేయించినప్పటికీ,రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు కేటాయించకుండా ఏళ్ల తరబడి జాప్యం చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు. పదేళ్లు రాష్ట్రాన్ని జలగల్లా పీల్చి పిప్పి చేసిన చరిత్ర బీఆర్ఎస్‌ది కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి గల్లీ స్థాయి కాంట్రాక్టుల వరకు కమీషన్ల ఆరోపణలు ఎదుర్కొన్న మీకు అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడుందని ప్రశ్నించారు. ఏడేళ్లలో ఎంపీ అర్వింద్ ఒక్క రూపాయి తీసుకురాలేదని కవిత మాట్లాడటం పచ్చి అబద్ధమని స్రవంతి రెడ్డి మండిపడ్డారు. అమృత్ భారత్ పథకం కింద నిజామాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ, మాధవ్‌నగర్, మామిడిపల్లి, అడవి మామిడిపల్లి, అర్సపల్లి, జానకంపేట్, ఇందల్వాయి ప్రాంతాల్లో ఆర్వోబీలు, ఆర్‌యూబీలు, జిల్లా విద్యార్థుల భవిష్యత్తు కోసం రెండు కేంద్రీయ విద్యాలయాలు, రెండు నవోదయ విద్యాలయాలతో పాటు కేంద్రం నుంచి వచ్చిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల కళ్ల ముందే ఉన్నాయని ఇన్ని అభివృద్ధి పనులు కనిపిస్తున్నా కవితకు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. పసుపు బోర్డు రైతుల కల అని రాజకీయ విమర్శలకు బొమ్మ కాదు అని స్రవంతిరెడ్డి అన్నారు. పసుపు బోర్డు అనేది మెడలో వేసుకునే బోర్డు కాదని, అది నిజామాబాద్ పసుపు రైతులు తరతరాలుగా కన్న కల అని స్రవంతి రెడ్డి అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఏం చేసిందో ప్రజలకు తెలుసని,ఇప్పుడు పసుపు బోర్డు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. లిక్కర్ బాటిళ్ల రేట్లు పెంచడం తెలిసిన వారికి రైతుల చెమట విలువ, పంటకు మద్దతు ధర విలువ ఎలా తెలుస్తుందని ఘాటుగా విమర్శించారు. అధికారం కోల్పోయిన తర్వాత ఫ్రస్ట్రేషన్‌తో కవిత దిగజారి మాట్లాడుతున్నారని విమర్శించారు. కొత్త రాజకీయ వేదికలు ఏర్పాటు చేసుకున్నంత మాత్రాన గతంలో ఎదుర్కొన్న ఆరోపణల నుంచి తప్పించుకోలేరని అన్నారు. ఇందూరు ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, ప్రజల తీర్పు ఇప్పటికే స్పష్టమైందని పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసమే కవిత పాంచజన్యం పేరుతో సభ నిర్వహించి రాజకీయ నాటకాలు ఆడారని మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దంపల్లి జ్యోతి విమర్శించారు. ఇందూరు కోడలినని చెప్పుకునే కవిత ప్రజలతో నిజమైన అనుబంధం ఉంటే మాటల్లో కాదు, చేతల్లో చూపించాలని అన్నారు. కవిత కార్చే మొసలి కన్నీళ్లను ఇందూరు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. ఇందూరు గడ్డ బీజేపీకి కంచుకోట అని ఎంపీ ధర్మపురి అర్వింద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని, మా ఎంపీపై మరోసారి అసత్య ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన సమాధానం చెబుతార దంపల్లి జ్యోతి హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు చింత ప్రసన్న రెడ్డి, ఇప్పకాయల సుమిత్ర దేవి, పులగం వైష్ణవి, కల్పే అర్చన, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వనిత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కమిషనర్ కు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వానం అందజేత

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ:ఇస్కాన్ కంటేశ్వర్ కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 4 న పైడి కన్వెన్షన్ హాల్లో నిర్వహించనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ను ఇస్కాన్ అధ్యక్షులు రామానంద రాయి గౌరదాస్ ఆహ్వానించారు. మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీకృష్ణ జన్మాష్టమి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శ్రీకృష్ణుడు ఈ భూమిపై అవతరించిన అతి పవిత్రమైన రోజు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఇస్కాన్ కంఠేశ్వర కేంద్రం వారు నిర్వహిస్తున్న జన్మాష్టమి ఉత్సవాలలో నిజామాబాద్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని భక్తి ఆనందోత్సాహాల మధ్య శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలను అట్టహాసంగా జరుపుకోవాలని కోరారు. శ్రీకృష్ణుడు చూపించిన మార్గాన్ని మనందరం అనుసరించాలని వారు సూచించారు. ఆహ్వానాన్ని అందించిన వారిలో మాదాసు స్వామి యాదవ్, రాజ్ కుమార్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.




## బిచ్కుంద మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా మేత్రి హన్మండ్లు



బిచ్కుంద, బతుకమ్మ:ఉద్యమ ప్రతిరూపం దండోరా జెండా లను, ఉద్యమ నిర్మాణాలను, గ్రామ స్థాయి నుంచి నిలబెట్టుకుందామని జిల్లా ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ అన్నారు. మంగళవారం జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేసి బిచ్కుంధ మండల కమిటీ ఎన్నిక చేశారు. బిచ్కుంద మండల అధ్యక్షుడు గా మేత్రి హనుమాండ్లు, అధికార ప్రతినిధి గుడ్ల లక్మణ్, ప్రధాన కార్యదర్శి గా జగదీష్, ఉపాధ్యక్షులు గా ఎర్రోళ్ల అంజి, గంగాధర్, గోనె నగేష్, కార్యదర్శులు గా గఃచం గంగారాం,సురేష్, సాయిలు, గోనె అశోక్ తదితరులు ఎన్నుకున్నారు. ఈసమావేశానికి జిల్లా ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కాగా డోంగ్లీ మండల అధ్యక్షుడు బోట్కేహనుమంతు మాదిగ, సురేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 'ఆరు గ్యారెంటీలు' పచ్చి మోసం..

దేవుడి సాక్షిగా ఒట్టేసి ప్రజలను వంచించిన రేవంత్

నెల అన్నారు..100 రోజులన్నారు.. 1000 రోజులు కావస్తున్నా అమలు ఊసేలేదు

ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలను వెంటనే చెల్లించాలి.

రైతులు, మహిళలు, యువతను నట్టేట ముంచిన కాంగ్రెస్ సర్కార్.

కాంగ్రెస్ మోసాలపై ఉద్యమ కార్యాచరణ..నియోజకవర్గవ్యాప్తంగా పోరాటాలకు పిలుపు

ప్రజా భాగస్వామ్యంతో సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తాం.

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**





మంగళవారం లింబగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ సన్నిధిలో కాంగ్రెస్ బాకీ కార్డులకు పూజలు నిర్వహించిన అనంతరం, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎగ్గొట్టిన హామీల వివరాలతో కూడిన "కాంగ్రెస్ బాకీ కార్డు" పార్టీ శ్రేణులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు అసెంబ్లీ ఎన్నికల సమయంలో అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత సీ. ఎం రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సహా ఆ పార్టీ అభ్యర్థులు దేవాలయాల్లో దేవుళ్ల సాక్షిగా ఒట్లు వేసి 'గ్యారెంటీ కార్డులు' పంపిణీ చేశారని గుర్తుచేశారు. డిసెంబర్ 9, 2023న అధికారంలోకి వచ్చిన మొదటి రోజే సంతకం పెట్టి, 100 రోజుల్లో ఈ గ్యారెంటీలను సంపూర్ణంగా అమలు చేస్తామని ఇంటింటికీ తిరిగి ప్రజలను నమ్మించారని తెలిపారు. బాల్కొండ నియోజకవర్గంలోను పవిత్ర లింబాద్రి నరసింహస్వామి సాక్షిగా కాంగ్రెస్ అభ్యర్థి హామీ ఇచ్చి మాట తప్పారని ఆక్షేపించారు. 100 రోజుల గడువు కాస్తా దాటిపోయి, దాదాపు 1000 రోజులు పూర్తి కావస్తున్న ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని హామీల కారణంగా వివిధ వర్గాల ప్రజలకు బాకీ పడిన మొత్తాలను వేముల గణాంకాలతో సహా వివరించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ. 2,500 ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదని, ఈ లెక్కన ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు ప్రతి మహిళకు ప్రభుత్వం రూ. 82,500 బాకీ పడిందన్నారు. కళ్యాణలక్ష్మి పథకం కింద ఇస్తామన్న తులం బంగారాన్ని అమలు చేయకపోవడంతో, నియోజకవర్గంలో చెక్కులు పొందిన సుమారు 5,000 మంది ఆడబిడ్డలకు ప్రభుత్వం తులం బంగారం బాకీ ఉందని పేర్కొన్నారు. అర్హులైన మహిళా విద్యార్థినులకు ఉచిత స్కూటర్ల పంపిణీ హామీ గాలికొదిలేశారని విమర్శించారు. ఎకరానికి రూ. 15,000 చొప్పున రైతు భరోసా ఇస్తామని చెప్పి, పాత పథకం కింద ఇచ్చే మొత్తాన్ని కూడా సక్రమంగా ఇవ్వకుండా ఎగ్గొట్టారని ఆరోపించారు. నాలుగు ఎకరాలు ఉన్న రైతుకు రైతు భరోసా రూపంలోనే దాదాపు రూ. 1,02,000 లు ప్రభుత్వం బాకీ పడిందన్నారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులకు ఇస్తున్న రూ. 2,000 పింఛన్‌ను రూ. 4,000కు పెంచుతామని హామీ ఇచ్చి నెరవేర్చలేదని, నెలకు పెంచాల్సిన రూ. 2,000 చొప్పున ప్రతి లబ్ధిదారునికి రూ. 66,000 బాకీ పడ్డారన్నారు. దివ్యాంగులకు రూ. 6,000 పింఛన్ ఇస్తామని చెప్పి ఎగ్గొట్టడంతో ఒక్కో దివ్యాంగుడికి రూ. 66,000 బకాయి పడ్డారన్నారు. రూ. 2 లక్షల పూర్తిస్థాయి రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశారని, వడ్ల కొనుగోలుపై క్వింటాలుకు రూ. 500 బోనస్ అన్ని రకాల ధాన్యానికి ఇస్తామని చెప్పి, ఇప్పుడు నిబంధనల పేరుతో మోసం చేస్తున్నారని, ఎకరానికి రూ. 12,500 చొప్పున గత ఆరు పంటలకు కలిపి రైతుకు రూ. 75,000 వరకు బోనస్ బాకీ ఉన్నారన్నారు. ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ. 12,000 ఇస్తామన్న హామీ ప్రకారం రెండేళ్లకు రూ. 24,000 బాకీ ఉన్నారన్నారని, ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ. 12,000 చొప్పున రెండేళ్లకు రూ. 24,000 ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని గుర్తుచేశారు. రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డులు ఇవ్వలేదని, నిరుద్యోగులకు నెలకు రూ. 4,000 నిరుద్యోగ భృతి చొప్పున ప్రతి నిరుద్యోగికి రూ. 1,32,000 బాకీ పడ్డారన్నారు. గత ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న దాదాపు రూ. 12,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2 లక్షల ఉద్యోగాల భర్తీ హామీ అమలు కాలేదని, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు నియోజకవర్గంలో ఉద్యమాలను ఉధృతం చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. తేదీ 2 నాడు ఆరు గ్యారెంటీల వైఫల్యాలపై బాల్కొండ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలపై షెడ్యూల్ ను ఆయన వివరించారు.

తేదీ 3 న వ్యవసాయ సంక్షోభం, రైతు సమస్యలపై వేల్పూర్ క్రాస్ రోడ్ వద్ద భారీ పోరాట కార్యక్రమం, 4 న మహిళా సమస్యలు, నెలకు రూ. 2,500, పింఛన్లు, తులం బంగారం, కొత్త బీడీ పింఛన్ల మంజూరుపై మోర్తాడ్‌లో 'మహిళా సదస్సును, 5 న విద్యార్థులు, యువత సమస్యలు, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై భీమ్‌గల్‌లో బైక్ ర్యాలీ, భారీ బహిరంగ సదస్సును 7 న కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీల అమలుపై అన్ని మండల కేంద్రాల్లోని ప్రజావాణిలో అధికారులకు ప్రజల పక్షాన అధికారిక ఫిర్యాదుల సమర్పణ కార్యక్రమాలు తీసుకున్నట్టు ఎమ్మెల్యే వేముల వెల్లడించారు. ప్రజలకు ఇవ్వాల్సిన బాకీలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, ఈ పోరాటంలో నియోజకవర్గ ప్రజలు, రైతులు, మహిళలు, విద్యార్థులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అక్టోబర్ 4న రెడ్‌క్రాస్ జిల్లా శాఖల ఎన్నికలు

హైదరాబాద్ , బతుకమ్మ::తెలంగాణలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) జిల్లా శాఖల నిర్వహణ కమిటీలకు ఎన్నికలు నిర్వహించేందుకు నిర్ణయించారు. రాష్ట్రంలోని 30 జిల్లా శాఖలకు ఒకేసారి అక్టోబర్ 4న ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇందుకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శివప్రతాప్ శుక్లా ఆమోదం తెలిపారు. రాష్ట్రంలోని 30 జిల్లా శాఖల నిర్వహణ కమిటీల పదవీకాలం పూర్తికావడంతో ప్రస్తుతం అవి ఖాళీగా ఉన్నాయి. ఆయా శాఖల రోజువారీ కార్యకలాపాలను నిర్వహించేందుకు అదనపు కలెక్టర్లను ప్రత్యేక అధికారులుగా నియమించారు. సంబంధిత జిల్లా శాఖ అధ్యక్షులైన కలెక్టర్ల పర్యవేక్షణలో ఈ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

**ప్రత్యేక సభ్యత్వ నమోదు ద్వారా 66 వేల మందికి పైగా చేరిక...**



రెడ్‌క్రాస్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మే నుంచి ఆగస్టు వరకు నిర్వహించిన ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో 66 వేల మందికి పైగా కొత్త సభ్యులు చేరారు. దీంతో తెలంగాణ రాష్ట్ర శాఖ మొత్తం సభ్యత్వం 1.13 లక్షలు దాటింది. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఛైర్మన్ ఎం. దానకిశోర్ అధ్యక్షతన మాజీ జిల్లా శాఖల కార్యవర్గ సభ్యులతో మంగళవారం సెక్రటేరియట్ లో సమావేశం నిర్వహించారు. ఎన్నికల షెడ్యూల్, మార్గదర్శకాలు, ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో ఐఆర్ఎస్ ఛైర్మన్ కార్యవర్గ సభ్యులతో చర్చించారు. మాజీ కార్యవర్గ సభ్యులు చేసిన పలు సూచనలను ఐఆర్ఎస్ ఛైర్మన్ దానకిశోర్ పరిశీలించి, ఎన్నికల నిర్వహణలో తగిన సూచనలను అమలు చేయడానికి అంగీకరించారు. ఎన్నికల మార్గదర్శకాలు, షెడ్యూల్‌తో పాటు ఓటర్ల జాబితాలను మరో రెండు రోజుల్లో జిల్లా కలెక్టర్లకు పంపించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ జనరల్ సెక్రటరీ, సీఈఓ ప్రొఫెసర్ ఏ. శ్రీరాములు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అందిస్తాం

**డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి**

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే రోజుల్లో అన్ని వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అందిస్తామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి అన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసి 1000రోజులు గడిచిన సందర్భంగా ప్రజలందరి ఆశీస్సులు తమ ప్రభుత్వం పై ఉండాలని ఆకాంక్షించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావు పై తీవ్ర విమర్శలు చేసారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు శరత్, తార చంద్ నాయక్, రత్నాకర్ గౌడ్, సాయి గోపాల్, కోశాధికారి భక్త వత్సలం, జిల్లా మాజీ డీసీసీబీ ఛైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జావీద్ అక్రమ్, నగర మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవతి, వాహీద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాత ఆలయ నిర్మాణానికి

# మాజీ ఎంపీటీసీ విరాళం

**శ్రీ జగదాంబ మాత ఆలయానికి రూ.5,100 విరాళం.**

బాన్సువాడ, బతుకమ్మ : బాన్సువాడ మండలం బోర్లం క్యాంప్‌లో నిర్మిస్తున్న శ్రీ జగదాంబ మాత దుర్గాదేవి ఆలయ నిర్మాణానికి బోర్లం మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పెద్ద పట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి విరాళం అందజేశారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా రూ.5,100 విరాళంగా అందించి దాతగా నిలిచారు. ఈ సందర్భంగా దుర్గామాత స్వాములు, క్యాంప్ తండా గ్రామ పెద్దలు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ జగదాంబ మాత దుర్గాదేవి ఆలయ కమిటీ నిర్వాహకులు, దుర్గామాత స్వాములు, క్యాంప్‌కు చెందిన గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.




## నిరుపేద రోగి వైద్యం కోసం హెచ్ హెచ్ ఏ ఆర్థిక సహాయం

వేల్పూర్, బతుకమ్మ మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కొమిడవేణి రాజయ్య కాలి అపరేషన్ కోసం హెల్పింగ్సహాయన్ని అందించింది. మంగళవారం అసోసియేషన్ సభ్యులు భాధితునికి రూ. 10 వేల నగదు సహాయన్ని అందజేశారు. నిమ్స్ హాస్పిటల్లో కాలికి శాస్త్ర చికిత్స చేయించుకొన్నప్పటికి అతని కాలి బొటన వేలు తొలగించడానికి మళ్లీ ఆపరేషన్ చేయాలని డాక్టర్లు తెలిపారు. అందుకు గాను మరో లక్ష రూపాయల వరకు ఖర్చువుతుందని తెలపగా, ఆ విషయాన్నీ వారి కుటుంబ సభ్యులు హెచ్ హెచ్ ఏ సభ్యులకు తెలియజేశారు. అతనిది నిరుపేద కుటుంబం కావడం వల్ల హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ వారు అతనికి ఆపదలో రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయానికి భాధితుడు రాజయ్య వారి కుటుంబ సభ్యులు హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## గదాంబ అమ్మవారికి బంగారు బొట్టును సమర్పించిన రుద్రంగి గంగాధర్ దంపతులు...



బాన్సువాడ, సెప్టెంబర్ 01 ( బతుకమ్మ ) : కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం బుడిమి గ్రామంలోని జగదాంబ దేవి ఆలయంలో అమ్మవారికి బాన్సువాడకు చెందిన వ్యాపారవేత్త,జాగృతి హాస్పిటల్ యాజమాన్యం రుద్రంగి గంగాధర్ గుప్తా--ఉదయ శ్రీ దంపతులు బంగారు బొట్టును భక్తిపూర్వకంగా సమర్పించారు. అనంతరం దంపతులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, గ్రామంలో సుఖశాంతులు, సౌభాగ్యం, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బుడిమి గ్రామస్తులు డాక్టర్ తిరుమల గౌడ్, జిన్నా రాము, శ్రీనివాస్ గుప్తా తదితరులు ఉన్నారు.

## జిల్లా పరిషత్‌లో పెన్షన్ విద్రోహ దినం



నిజామాబాద్ సిటి, బతుకమ్మ:రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ఉద్యోగులు నిరసన తెలిపారు. మంగళవారం మధ్యాహ్న భోజన విరామం సమయంలో పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా ఉద్యోగుల తరఫున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీరాజ్ ఉద్యోగులు సంఘం అధ్యక్షుడు గడ్డం భాస్కర్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యోగులకు సిపిఎస్ ను అమలు చేసి అన్యాయం చేశారని అన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత కుడా సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చిన అది అమలుకు నోచుకోలేదని అన్నారు. ఉద్యోగుల హక్కు ఐనా సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ ను పునరుద్ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమములో ఉద్యోగులు, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ సిబ్బంది, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగులు, జిల్లా పరిషత్ ఉద్యోగులు పర్యవేక్షకులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా పంచాయతీరాజ్ ఉద్యోగులు సంఘ నాయకులు ప్రదీప్ కుమార్, సెక్రెటరీ, కోశాధికారి విట్టల్, పద్మ, లక్ష్మి, కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఫుల్ మారథాన్ రన్ లో మెడల్స్ సాధించిన సిబ్బందిని అభినందించిన సీపీ




నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : హైదరాబాద్ లోనీ నెక్లెస్ రోడ్ నుండి గచ్చిబౌలి స్టేడియం వరకు ఫుల్ మారథాన్ రన్ లో పాల్గొని మెడల్స్ సాధించిన సిబ్బందిని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య అభినందించారు. గత నెల 30న ఆదివారం హైదరాబాద్‌లో జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుల్ మారథాన్‌లో రన్, నెక్లెస్ రోడ్ నుంచి గచ్చిబౌలి స్టేడియం వరకు నిర్వహించిన 42.195 కిలోమీటర్ల ఫుల్ మారథాన్‌ను విజయవంతంగా పూర్తి చేసి మెడల్స్ అందుకున్నారు. మహిపాల్ 5 గంటల 05 నిమిషాల 41 సెకన్లలో, సతీష్ 5 గంటల 55 నిమిషాల్లో మారథాన్‌ను పూర్తి చేసిన పోలీసు కానిస్టేబుల్ లను గురువారం పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో సీపీ సాయిచైతన్య మెడల్స్ అందజేస్తూ అభినందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ విధులతో పాటు క్రీడల్లోనూ రాణించి జిల్లా పోలీస్ శాఖకు పేరు తెచ్చినందుకు సిబ్బందిని అభినందిస్తూ, భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. వారి కృషి,ప ట్టుదల పోలీస్ శాఖలోని ఇతర సిబ్బందికి స్ఫూర్తిదాయకమ న్నారు. కానిస్టేబుల్ పిల్లి మహిపాల్ ఇప్పటికే 10కి పైగా రన్నింగ్ ఈవెంట్లలో పాల్గొని తన ప్రతిభను చాటుకున్నారు. రన్నింగ్‌పై ఉన్న ఆసక్తితో నిరంతరం సాధన చేస్తున్న మహిపాల్ అక్టోబర్‌లో ఢిల్లీలో నిర్వహించనున్న వేదాంత హాఫ్ మారథాన్‌లో కూడా పాల్గొనడానికి సిద్ధమవుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్.టి.శేఖర్ బాబు పాల్గొన్నారు.

## సర్ నోటీసులు అందిన వారు ఆందోళన చెందవద్దు..

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలోని రాయపూర్ క్యాంపు గ్రామంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ తారాబాయి మాట్లాడుతూ.. నోటీసులు అందుకున్న ఓటర్లు ఎటువంటి ఆందోళన చెందవద్దని, తమకు కేటాయించిన విచారణ తేదీన గ్రామపంచాయతీ కార్యాలయంలో సరైన ధ్రువపత్రాలు సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సురేందర్ నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అక్రమాలకు పాల్పడుతున్న ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి




నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లాలో అమాయక ప్రజలను మోసం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న కొన్ని ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులు, ప్రైవేట్ అంబులెన్స్‌లపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్ఎస్పీ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఏవో సుమంత్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ పీ జిల్లా కార్యదర్శి కటారి రాములు మాట్లాడుతూ జిల్లాలోని కొన్ని ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులు, ప్రైవేట్ అంబులెన్స్ లతో కుమ్మక్కై పేద, మధ్యతరగతి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. బాన్సువాడకు చెందిన ఒక ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేరని చెప్పి తాను పూర్తి బాధ్యత తీసుకుని కేవలం రూ.25 వేలలోనే సిజేరియన్ చేయిస్తానని నమ్మబలికి ఒక గర్భిణిని నిజామాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించాడని తెలిపారు. అయితే అక్కడ గర్భిణి పరిస్థితి అత్యంత సీరియస్‌గా ఉందని భయపెట్టి, చివరకు సుమారు రూ.85 వేల వరకు వసూలు చేసిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని ప్రైవేటు ఆసుపత్రులు, ప్రైవేట్ అంబులెన్స్ ల కార్యకలాపాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి?కమిషన్ దందా, అక్రమ వసూళ్లు, రోగుల దోపిడీకి పాల్పడుతున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్పీ నాయకులు పిట్ల నరేష్,గోపాల్ సింగ్ ఠాగూర్, సూర్య పాల్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## 2వ వార్డులో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్.

### పారిశుధ్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి...



బాన్సువాడ, సెప్టెంబర్ 01 ( బతుకమ్మ ): బాన్సువాడ పట్టణంలోని 2వ వార్డులో మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ మంగళవారం పర్యటించారు. వార్డులోని పలు ప్రాంతాలను పరిశీలించిన ఆయన పారిశుధ్య నిర్వహణ, డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు తదితర మౌలిక వసతుల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు.స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య లోపాలు, చెత్త సేకరణ, డ్రైనేజీ సమస్యలపై సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.మున్సిపల్ పరిధిలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని కమిషనర్ తెలిపారు. వార్డుల్లో క్రమం తప్పకుండా పర్యటిస్తూ సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం ఎస్ఐఆర్ నోటీసులు జారీచేసిన వివరాలను బిఎల్ఓ మాధవిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జంగం రాజశేఖర్, కో ఆప్షన్ సభ్యులు కాసుల రోహిత్,నాయకులు ముజిబ్, కొట్టం గంగాధర్, పురుషోత్తం, నర్సిగొండ తదితరులు ఉన్నారు.

## రూ. 14 వేల కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

### మోర్తాడ్ తహసీల్దార్‌కు బీసీ ఎస్సీ ఎస్టీ – జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ వినతి




మోర్తాడ్, బతుకమ్మ రాష్ట్రంలో నిలిచిపోయిన రూ. 14 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ – జేఏసీ మరియు ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ చేశాయి. మంగళవారం మోర్తాడ్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు ఈ మేరకు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు ఉమేష్ మహారాజ్ మాట్లాడుతూ.. తెలంగాణలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన ఫీజు రియంబర్స్మెంట్ నిధులు ప్రభుత్వం వద్దే పెండింగ్‌లో ఉండిపోయాయని మండిపడ్డారు. సకాలంలో ఫీజులు చెల్లించలేక ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల పేద విద్యార్థులు కళాశాలల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిధుల విడుదల ఆలస్యం కావడం వల్ల ఎంతో మంది చదువులు మధ్యలోనే ఆగిపోతున్నాయని, మనస్తాపంతో కొందరు విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దుర్భర పరిస్థితి వల్ల రాష్ట్రంలో దాదాపు కోటి మంది కుటుంబ సభ్యులు మానసిక క్షోభ అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించి, నిరుపేద విద్యార్థులు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉన్నత చదువులు చదువుకునేలా చర్యలు చేపట్టాలని తహసీల్దార్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రాజారామ్, బాబురావు, గంగాధర్, ఇందూర్ రాజు, దోమకొండ రాజేశ్వర్,కాశీరాం,జర్నలిస్టు అంగులి మాల తదితరులు పాల్గొన్నారు.

## టీజీఈజేఏసీ పిలుపు మేరకు శంకర్‌భవన్ పాఠశాలలో పెన్షన్ విద్రోహ దినం




నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ:టీజీఈజేఏసీ పిలుపు మేరకు సెప్టెంబర్ 1న "పెన్షన్ విద్రోహ దినం" సందర్భంగా కోటగల్లిలోని శంకర్‌భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం బోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వెనిగళ్ల సురేష్ మాట్లాడుతూ..సీపీఎస్‌ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పీఆర్సీని మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగులు--ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులను తక్షణమే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి పీఆర్సీని ప్రకటించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, ఉద్యోగులు--ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించినప్పుడే ప్రభుత్వంపై వారిలో విశ్వాసం మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీఆర్టీయూ నాయకులు అ. సాయన్న, టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం, కార్యదర్శి గోపి, శైలేష్, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, రాజు, శ్రీహరి రావు, దామోదర్, రాజయ్య, శ్రీలక్ష్మి, శోభ, మాధవి, పావని, రజిని, విజయలక్ష్మి, రోజా, సుజాత తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న 400 బ్యాగుల పీడీఎస్ బియ్యం పట్టివేత






నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాద్ నగరంలోని మిర్చి కాంపౌండ్‌లో న్యూ పాపులర్ ట్రాన్స్‌పోర్ట్ నుండి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న సుమారు 100 క్వింటాళ్ల పీడీ ఎస్ బియ్యాన్ని 1వ టౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం పీడీ ఎస్ బియ్యాన్ని మహారాష్ట్ర కు తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు 1వ టౌన్ పోలీసు సిబ్బంది తనిఖీలు నిర్వహించి, ప్రభుత్వ ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన బియ్యాన్ని పట్టుకున్నారు. సుమారు 400 బ్యాగులు అందజా 100 క్వింటాళ్లు పీడీ ఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, ట్రాన్స్ పోర్టు యజమాని జానీ పాషా ను, అబ్దుల్ లతీఫ్ లను పోలీస్ లు అదుపులోకి తీసుకుని విచారించారు. .ప్రభుత్వ పీడీ ఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, ఇతర రాష్ట్రాలకు తరలించడం లేదా విక్రయించడం చట్టవిరుద్ధమని, ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని 1వ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి తెలిపారు.

## ఏఐయుకెఎస్ ఆర్మూర్ డివిజన్ జనరల్ సెక్రటరీగా రిక్క దామోదర్

సిరికొండ, బతుకమ్మ :అఖిల భారత ఐక్య రైతుసంఘం (ఏఐయుకెఎస్) ఆర్మూర్ డివిజన్ జనరల్ సెక్రటరీగా రిక్క దామోదర్ ను, డివిజన్ ఉపాధ్యక్షులు ఎం నారగౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టుగా అఖిల భారత ఐక్య రైతుసంఘం (ఏఐయుకెఎస్) జిల్లా కోశాధికారి ఎం లింబాద్రి మంగళవారం తెలిపారు. సిరికొండ మండలం లోని రావుట్ల గ్రామానికి చెందిన రిక్క దామోదర్ ను కమ్మర్ పల్లిలో జరిగిన జనరల్ కౌన్సిల్ లో ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టుగా ఆయన పేర్కొన్నారు. కామ్రేడ్ రిక్క దామోదర్, పీడీఎస్ యు విద్యార్థి సంఘం లో సుధీర్ఘంగా పని చేశారని, ఆతరువాత పీ వై ఎల్ యువజన సంఘంలో పని చేశారు అన్నారు. సీపీఐ (ఎం. ఎల్ ) మాస్ లైన్ పార్టీ సీనియర్ నాయకులు గా పని చేసిన అనుభవం ఉన్నందున ఆయనను అఖిలభారత ఐక్యరైతు సంఘం (ఏఐయుకెఎస్)లో డివిజన్ జనరల్ సెక్రటరీగా ఎన్నుకున్నరన్నారు . సిరికొండ మండలం లోని గడ్కోల్ గ్రామానికి చెందిన ఎం. నారగౌడ్ ను ఆర్మూర్ డివిజన్ ఉపాధ్యక్షులుగా ఎన్నుకొన్నట్లు ఆయన వెల్లడించారు.ఎం నారగౌడ్ సీపీఐ (ఎం. ఎల్ ) మాస్ లైన్ సీనియర్ గా సేవలు అందించారని, గత 20ఏళ్లుగా రైతంగా పోరాటల్లో కీలకంగా పని చేసినందున ఆయనను ఉపాధ్యక్షులు గా ఎన్నుకున్నారన్నారు. డివిజన్ కమిటీ సభ్యుడిగా బట్టు సర్పంచ్ సాయిలును ఎన్నుకున్నట్టు గా ఆయన పేర్కొన్నారు.



డివిజన్ ప్రధానకార్యదర్శి రిక్క దామోదర్



డివిజన్ ఉపాధ్యక్షులుగా M నారగౌడ్

## హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ వేల్పూర్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తంద ఆర్థిక సహాయం



వేల్పూర్, బతుకమ్మ వేల్పూర్ మండల కేంద్రంలోని కొమిడవేణి రాజయ్య నిమ్స్ హాస్పిటల్లో కాలిక శాస్త్ర చికిత్స చేసుకోవడం జరిగింది. అతనికి కాలి బొటన వేలు తొలగించి మళ్లీ శాస్త్ర చికిత్స చేయాలని అందుకు గాను లక్ష రూపాయల వరకు ఖర్చవుతుంది అని వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు. అతనిది నిరుపేద కుటుంబం కావడం వల్ల ఈరోజు హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ వేల్పూర్ ఆధ్వర్యంలో అతనికి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సహాయానికి రాజయ్య వారి కుటుంబ సభ్యులు హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ కు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పిడిఎస్ బియ్యని తరలిస్తున్న వాహనం సిజ్



నందిపేట్, బతుకమ్మ : నందిపేట్ మండల పరిధిలో పిడిఎస్ (రేషన్) బియ్యని అక్రమంగా తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ వినయ్ సిబ్బంది కలిసి రైతుపారం గ్రామ శివారు లో వాహనాల తనిఖీ నిర్వహించారు. అటుగా వెళ్తున్న ఏపి25ఎక్స 9971నంబర్ గల మహేంద్ర బొలెరో వాహనాని తనిఖీ చేయగా 22 క్వింటాల60కిలోల రేషన్ బియ్యం గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఇంచార్జి డిప్యూటీ తహసీల్దార్ గింగూరి వినోద్ సమక్షంలో వాహనాన్ని సిజ్ చేసి, బియ్యం తరలిస్తున్న వాహన డ్రైవర్ అన్వర్, ఎండి మోసిన్, చోటు, వాహనా యాజమాని తియబ్ ఖురుషి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. సిజ్ చేసిన బియ్యని కలెక్టర్ ఆదేశాలు వచ్చేవరకు శివశక్తి రైస్ మిల్ లో భద్రపరిచినట్లు ఎస్ఐ వినయ్ పేర్కొన్నారు.

# అంబేడ్కర్‌పై అనుచిత రాతలు: హమారా ప్రసాద్‌పై కేసు నమోదు

- పుస్తకాన్ని వెంటనే నిషేధించాలి
- దళిత సంక్షేమ సంఘం, జేఏసీ నాయకుల డిమాండ్

మోర్తాడ్, బతుకమ్మ:భారత రాజ్యాంగ నిర్మాత, విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్‌ను కించపరుస్తూ, బహుజనుల మనోభావాలను దెబ్బతీసే విధంగా "కల్పిత నాయకుడు" అనే వివాదాస్పద పుస్తకాన్ని రాసిన హమారా ప్రసాద్ (అమర ప్రసాద్)పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మోర్తాడ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దళిత సంక్షేమ సంఘం మరియు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ మోర్తాడ్ మండల శాఖల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ అధికారికి ఈ మేరకు మంగళవారం ఫిర్యాదు సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. సమాజంలో కుల విద్వేషాలను




రేకెత్తించేందుకు, సమాజ సమానత్వం కోసం పోరాడిన జాతీయ నాయకుడి ప్రతిష్టను మసకబార్చేందుకు కొందరు మనువాద శక్తులు కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. హమారా ప్రసాద్ రాసిన సదరు వివాదాస్పద పుస్తకాన్ని ప్రభుత్వం వెంటనే స్పందించి దేశవ్యాప్తంగా నిషేధించాలని, సమాజంలో అశాంతిని రేపుతున్న సదరు రచయితను ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద తక్షణమే అరెస్టు చేయాలని గట్టిగా డిమాండ్ చేశారు.కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మల్లూరి రాజారాం, ఉపాధ్యక్షుడు జాంబవ చమార్, ప్రధాన కార్యదర్శి ఎం. గంగాధర్, అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ మోర్తాడ్ మండల నాయకులు ఉమేష్ మహారాజ్, ఇందుర్ రాజు, దోమకొండ రాజు, జర్నలిస్టు అంగులీ మాల తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ సమస్యలు సైబర్ నెరాలపై అవగాహన

కామారెడ్డి, బతుకమ్మ:ఆటో డ్రైవర్లు వాహనాలు నడిపే సమయంలో ఖచ్చితంగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని కామారెడ్డి డిఎస్పీ మధు సుధన్ అన్నారు. మంగళవారం కామారెడ్డి టౌన్ పీఎస్‌లో డీఎస్పీ మధుసూదన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. డ్రైవర్ లు డ్రైవింగ్ చేసే సమయంలో ఫోన్ వాడ వద్దు అన్నారు. ఖచ్చితంగా సిగ్నల్స్ పాటించాలని కోరారు. ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. అన్ లైన్ సెవల వినియోగంలో అనుమానాస్పద కాల్స్, లింకులు, మెసేజ్‌లతో అప్రమత్తంగా ఉండాలి



అని అన్నారు. ఇతరులు పోన్ చేసి అడిగితే ఓటిపి, బ్యాంక్ వివరాలు ఎవరికీ చెప్పొద్దు అని సూచించారు.అపరిచితులకు తమ వివరాలు ఇచ్చి కేసులలో ఇరుక్కోవద్ధని తెలిపారు. ఈ



కార్యక్రమంలో కామారెడ్డి ఎస్ హెచ్ ఓ నరహరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణం వినాయక ఉత్సవాలు నిర్వహించుకోవాలి

### ఎస్సై సతీష్

కమ్మర్ పల్లి, బతుకమ్మ :వినాయక ఉత్సవాలను అన్ని గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కమ్మర్ పల్లి ఎస్సై సతీష్ వినాయక ఉత్సవాల నిర్వాక యూత్, సంఘ సభ్యులకు సూచించారు. మంగళవారం మండలంలోని కొనసముందర్ గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఎలా జరుపుకోవాలో ఈ సమావేశంలో గ్రామస్థులకు ఎస్ఐ విడమరిచి చెప్పారు.మండపాల ఏర్పాటుకు, మైక్ సెట్ల వినియోగానికి పోలీసు శాఖ, సంబంధిత అధికారుల నుండి అనుమతులు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన



జాగ్రత్తలు తీసుకోవాలని, రాత్రి వేళల్లో మండపాల వద్ద నిర్వాహకులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు.
పరిమితులకు లోబడి మైక్ సెట్లు వాడాలని , డీజేలకు అనుమతి లేదున్నారు . సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం నిర్దేశిత పరిమితులకు లోబడి మాత్రమే సౌండ్ సిస్టమ్స్ ఉపయోగించాలన్నారు.
మద్యం సేవించి మండపాల వద్ద గొడవలు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని



హెచ్చరించారు. నిమజ్జన ఊరేగింపులను ప్రశాంత వాతావరణంలో ముగించాలని కోరారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖకు పూర్తి సహకారం అందిస్తామని, ఉత్సవాలను సామరస్యపూర్వకంగా జరుపుకుంటామని గ్రామ పెద్దలు, యువకులు ఎస్సైకి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాకేష్, విడిసి చైర్మన్ గంగాధర్ , ఉప సర్పంచ్ శంకర్ , మాజీ ఏఎంసీ శ్రీనివాస్, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, యువజన సంఘాలు , గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌ని బలహీన పరచడం కోసమే ప్రశాంత్ రెడ్డిపై విమర్శలు

### బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజారాం యాదవ్

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : నిజామాబాద్ లో బీఆర్ఎస్ పార్టీని బలహీన పరచడం కోసమే కల్వకుంట్ల కవిత బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిపై విమర్శలు చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజారాం యాదవ్ అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాంచజన్య సంకల్ప సభ పేరుతో బీఆర్ఎస్ పార్టీపై కవిత నీలాపనిందలు చేయడం సరైంది కాదన్నారు. ఒక పార్టీ అధికారంలోకి రావాలంటే అధికార పార్టీపై యుద్ధం చేయాలని, ప్రజల బాధలు, కన్నీళ్లు తన బాధ, తన కన్నీరు కావాలన్నారు.
తనను జైలు పాలు చేసిన బీజేపీ, కాంగ్రెస్ ను వదిలి బీఆర్ఎస్ పై ఏడవడం విడ్డూరమన్నారు. 2019 ఎంపీ ఎన్నికల్లో కవిత ఓటమి ఆమె స్వయం కృపరాదమే అన్నారు. మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు హనుమం తుడు లాంటి వాడ అని, క్రమ శిక్షణ సైనికుడని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలను, బీజేపీ ఎమ్మెల్యేలను ఓడిస్తా అని అనకుండా బీఆర్ఎస్ ను నిజామాబాద్ లో




ఓడిస్తా అని కవిత అనడం అంతర్గతంగా ఏమి రహస్య ఏజెండా ఉందో నిజామాబాద్ ప్రజలు గమనించాలన్నారు. నేతి బీరకాయలో నెయ్యి ఎంతనో కవిత పార్టీలో సామాజిక న్యాయం అంత అని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి, పాశం నర్సింలు తదితరులున్నారు.

# మహారాష్ట్ర పోలీసులపై " చట్టం అనే అంకుశం "ప్రయోగిద్దాం

**-రాఖీ పూర్ణిమ రోజున సీనియర్ న్యాయవాది మనోహర్ ఇల్లు, ఆఫీసు, హాస్టల్ లపై ఒక వ్యక్తి కోసం మహారాష్ట్ర పోలీసుల సోదాలు**

**-దాదాపు నాలుగు గంటలకు పైగా సోదాలు ఎవరు లేరని తేలండంతో "తెల్లమొఖం వేసుకుని వెనుతిరిగిన వైనం"**

**-మహారాష్ట్ర, తెలంగాణ బార్ కౌన్సిల్స్ లకు ఆయా రాష్ట్రాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ లకు పిర్యాదుకు నిర్ణయం**

**-మహారాష్ట్ర వార్ధ పోలీసులపై తీరుపై చట్టపరమైన చర్యలకు నిజామాబాద్ బార్ అసోసియేషన్ తీర్మానం**

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ ఇద్దరు వ్యాపారుల మధ్య ఒప్పంద పత్రం. పక్క సివిల్ తగాదాను "మసీపూసి మారేడుకాయ జేసీ "క్రిమినల్ కేసుగా మలిచి క్రిమినల్ కేసు ముసుగులో ఎలాంటి కోర్టు సెర్చ్ వారంట్ లేకుండా, చట్ట పట్టింపులు పట్టని మహారాష్ట్ర వార్ధ పోలీసులు అప్పటికే ఇరు పక్షాల నడుమ మధ్యవర్తిత్వం నడుస్తున్న సమయంలో మధ్యవర్తిత్వం మధ్యలో ఆగిపోయే సరికి "సందట్లో సడేమియా అన్నట్లు " దూరిన పోలీసులు స్థానిక పోలీసులకు వర్తమానం తెలపకుండా నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ లో నివాసముండే సీనియర్ న్యాయవాది,రిటైర్డ్ పోలీసు అధికారి బి. మనోహర్ కార్యాలయంలో, ఇంటిలో,వారు నడుపుతున్న హాస్టల్ లో తాము నమోదు చేసిన క్రిమినల్ కేసులో ఉన్న ఒక వ్యక్తి ఉన్నాడనే నెపంతో గత శుక్రవారం రాఖీ పండుగ రోజున కోర్టు సెర్చ్ వారంట్ లేకుండా ఏకంగా నాలుగు గంటల పాటు సోదాలు నిర్వహించి తమకు కావలసిన వ్యక్తి లేడని నిగ్గు తెలుస్తు సెర్చ్ చేసినట్లు పంచానామా రాసి ఒక కాపీ పేపర్ న్యాయవాది మనోహర్ చేతిలో పెట్టె సమయంలో విషయం తెలుసుకున్న న్యాయవాదులు అక్కడికి చేరుకుని మహారాష్ట్ర పోలీసులను ప్రశ్నల వర్షం కురిపించడంతో ఉక్కిరిబిక్కిరి అయిన పోలీసులు పలయాణం చేశారు.రాఖీ పౌర్ణమీ హాలిడే, శనివారం శనివారమే ఆదివారం మరో హాలిడే మండే రోజు మనోహర్ నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నీలకంత రావు కు పిర్యాదు చేయడంటో మంగళవారం మధ్యాహ్నం జిల్లాకోర్టు సముదాయంలోని బార్ సమావేశపు హాల్ లో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి సీనియర్ న్యాయవాదుల అభిప్రాయాలను తీసుకున్నారు. ఈ సందర్బంగా సీనియర్ న్యాయవాదులు మంతెన రాజేందర్ రెడ్డి, తుల గంగాధర్, జీవి కృపాకర్ రెడ్డి లు మాట్లాడుతూ న్యాయవాది మనోహర్ నివాసం, కార్యాలయం, హాస్టల్ లలో పోలీసులు సోదాలు జరుపడానికి కోర్టు అనుమతి అవసరమని అనుమతులు లేకుండా సోదాలు నిర్వహించడం చట్ట ఉల్లశీఘనేనని అన్నారు. నిజామాబాద్ కు చెందిన శ్రీనివాస్ కు వార్ధ వ్యాపారి పటేల్ కు మధ్య బీడీలకు సంబంధించిన వ్యాపార లావాదేవీలు ఒప్పందం ప్రకారం ఉన్నందున ఒప్పంద చట్ట ప్రకారమే వెళ్లే ప్రక్రియను పటేల్, పోలీసులు కలిసి క్రిమినల్ కేసుగా మలిచి ఆ నెపంతో మధ్యవర్తిత్వానికి వచ్చిన శ్రీనివాస్ అనే వ్యక్తి న్యాయవాది మనోహర్ ఆఫీసులో ఉన్నాడని బావించి బాధత్యరహితంగా సోదాలు చేయడం నేరపూరిత చర్యలేనని వారు పేర్కొన్నారు. మహా పోలీసుల చర్యలను వివరిస్తూ మహారాష్ట్ర బార్ కౌన్సిల్ కు, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ పిర్యాదు చేసి చట్టపరమైన మద్దతు కోరి "చట్టం అనే అంకుశాన్ని " వదులుదామని వారు తెలిపారు. అంకుశంతో ముకుతాడు వేస్తే తప్ప పోలీసులు దారికి రారని మళ్లి ఇలాంటి సోదాల దారిదాపులకు దూరంగా ఉంటారని మంతెన, తుల, జివికే అన్నారు.అనంతరం బార్ అధ్యక్షులు నీలకంత రావు, ప్రధాన కార్యదర్శి నల్ల సుభాష్ రెడ్డి లు మాట్లాడుతూ న్యాయవాదులందరి అభిప్రాయం మేరకు చట్టపరంగా ఎన్ని అవకాశాలు ఉన్నాయో అన్ని వినియోగించుకుని ముందుకు వెళతామని తెలిపారు. మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ లకు పిర్యాదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరాతామని వారు తెలిపారు.సీనియర్ న్యాయవాది మనోహర్ శ్రీనివాస్, పటేల్ మధ్య బీడీలు తయారు చేసే వ్యాపారంలో ఉన్న లావాదేవీలలో పలు న్యాయ పరమైన సమస్యలు ఉన్నందున తాను వాటిని ఎలా న్యాయ పరంగా పరిష్కరించుకోవచ్చో ఇద్దరికి తెలిపి మధ్యవర్తిత్వం వహించానని ఈ క్రమంలో




వార్ధ కు చెందిన వ్యాపారి పటేల్ పోలీసులను వెంటబెట్టుకు వచ్చి సోదాలు నిర్వహింప జేసిన తీరును తెలిపారు. ఒక రిటైర్డ్ పోలీస్ సూపరింటెండెంట్ గా, తదుపరి న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్న తనకు చట్టం కల్పిస్తున్న ఆవకాశాలు ఏమిటో తెలుసని, చట్ట పరిధిలోనే న్యాయ సలహాలు ఇస్తున్ననని ఈ సందర్భంలో మహారాష్ట్ర పోలీసులు వ్యవహరించిన సోదాలు న్యాయవాద వృత్తికి ప్రతిబంధకంగా మారాయని వివరించారు.సమావేశంలో బార్ ఉపాధ్యక్షుడు ఆవుల నారాయణ రావు,సీనియర్ న్యాయవాదులు ఆకుల రమేష్, బండారి కృష్ణనంద్,శ్రీహరి ఆచార్య, జగదీశ్వర్ రావు, కుమార్ దాసు తదితరులు పాల్గొన్నారు

## 800 గ్రాముల పసికందుకు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుల అత్యవసర సేవలు

**ఏడో నెలలోనే ప్రసవం..**
**ఆక్సిజన్, ఇంక్యుబేటర్ సాయంతో**
**హైదరాబాద్ నిలోఫర్‌కు తరలింపు**



కామారెడ్డి టౌన్ , బతుకమ్మ : కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రి లో నెలలు నిండకుండానే జన్మించిన 800 గ్రాముల బరువున్న ఓ పసికందుకు వైద్య సిబ్బంది అత్యవసర వైద్య సేవలు అందించారు. పాపకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆస్పత్రికి రిఫర్ చేశారు. పాపను హైదరాబాద్‌కు తరలించే సమయంలో ఆక్సిజన్ అందించడంతో పాటు ఇంక్యుబేటర్‌లో వెచ్చగా ఉంచి వైద్య సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. లింగంపేట్ మండలం పోల్కంపేట గ్రామానికి చెందిన సత్తెల్లి కవితకు ఇది రెండో కాన్పు. ఏడో నెలలోనే ఆమెకు ప్రసవం జరిగింది. ప్రసవం అనంతరం ఆడ శిశువు జన్మించింది. అయితే పాప పుట్టిన సమయంలో కేవలం 800 గ్రాముల బరువు మాత్రమే ఉండటంతో వైద్యులు వెంటనే ప్రత్యేక పర్యవేక్షణలోకి తీసుకున్నారు.సాధారణంగా నెలలు నిండకముందే జన్మించిన శిశువులకు ప్రత్యేక వైద్య సంరక్షణ అవసరం ఉంటుంది. ముఖ్యంగా తక్కువ బరువుతో పుట్టిన శిశువులకు శ్వాస సంబంధిత ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉండటంతో వైద్యులు అప్రమత్తంగా వ్యవహరించారు. పాప జన్మించిన అనంతరం శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. బలంగా ఏడవలేకపోవడం, నాడి స్పందన తక్కువగా ఉండటం వంటి పరిస్థితులను వైద్య సిబ్బంది గుర్తించారు. దీంతో పాపను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అత్యవసర వైద్య సహాయాన్ని అందించారు.పాప శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయిలో ఉండేలా ఇంక్యుబేటర్‌లో ఉంచారు. శ్వాసకు ఇబ్బంది లేకుండా ఆక్సిజన్ అందిస్తూ పాప ఆరోగ్య పరిస్థితిని వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు పరిశీలించారు. పాపకు మరింత ప్రత్యేకమైన నవజాత శిశు వైద్యం అవసరమని భావించిన కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆస్పత్రికి రిఫర్ చేశారు. పాపను తరలించే సమయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.ప్రత్యేకంగా అంబులెన్స్‌లో పాపను ఇంక్యుబేటర్‌లో వెచ్చగా ఉంచి, నిరంతరం ఆక్సిజన్ అందిస్తూ హైదరాబాద్‌కు తరలించారు. పాప ప్రయాణించేంత వరకు వైద్య సిబ్బంది పాప ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. పాపతో పాటు హైదరాబాద్‌కు తండ్రి పాప తండ్రి మహేష్ కూడా శిశువుతో పాటు అంబులెన్స్‌లో హైదరాబాద్‌కు వెళ్లారు. పాపకు ప్రయాణ సమయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా వైద్య సిబ్బంది అందించిన సహకారంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆస్పత్రికి చేరుకున్నారు. అత్యంత తక్కువ బరువుతో జన్మించిన పాపను సాధారణంగా తరలించడం సాధ్యం కాకపోవడంతో వైద్యుల సూచనల మేరకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి అంబులెన్స్‌లో తరలించారు. ఆక్సిజన్ సదుపాయంతో పాటు ఇంక్యుబేటర్‌ను ఉపయోగించడం ద్వారా పాప శరీర ఉష్ణోగ్రతను కాపాడుతూ ప్రయాణం సాగించారు. వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ పాప జన్మించినప్పటి నుంచి హైదరాబాద్‌కు తరలించే వరకు కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రి వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. పాపకు అవసరమైన ప్రాథమిక అత్యవసర చికిత్స అందించిన అనంతరం ఉన్నత స్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉండే నిలోఫర్ ఆస్పత్రికి తరలించే చర్యలు చేపట్టారు.పాపను తరలించే సమయంలో స్టాఫ్ సుదర్శన్, ఈఎంటీ కృష్ణస్వామి తదితర సిబ్బంది తమ బాధ్యతలను నిర్వర్తించినట్లు తెలిపారు. అంబులెన్స్‌లో ప్రయాణ సమయంలో కూడా పాప ఆరోగ్య పరిస్థితిని గమనిస్తూ, అవసరమైన ఆక్సిజన్ అందిస్తూ హైదరాబాద్ వరకు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో పాపకు వెంటనే వైద్య సేవలు అందించి, పరిస్థితిని అంచనా వేసి ఉన్నత వైద్య కేంద్రానికి తరలించడం జరిగింది. సమయానికి వైద్య సిబ్బంది స్పందించడంతో పాపను ప్రత్యేక వైద్య చికిత్స కోసం నిలోఫర్ ఆస్పత్రికి సురక్షితంగా తరలించే అవకాశం లభించింది.

**నిలోఫర్‌లో ప్రత్యేక చికిత్స**

ప్రస్తుతం పాపను హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆస్పత్రికి తరలించి ప్రత్యేక వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించేందుకు చర్యలు తీసుకున్నారు. అత్యంత తక్కువ బరువుతో జన్మించిన పాపకు అక్కడ అవసరమైన నవజాత శిశు వైద్య సేవలు అందనున్నాయి. పాప ఆరోగ్య పరిస్థితిని వైద్యులు నిరంతరం పర్యవేక్షించనున్నారు.

కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రి వైద్య సిబ్బంది సమయస్ఫూర్తితో స్పందించి, ప్రాథమిక అత్యవసర వైద్యం అందించి, ప్రత్యేక చికిత్స కోసం హైదరాబాద్ నిలోఫర్ ఆస్పత్రికి తరలించడంతో పాప తల్లిదండ్రులు వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు

## బాన్సువాడ ఆరెకటి సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**అధ్యక్షుడిగా వాన్కార్ నాగనాథ్ ఏకగ్రీవం.**



బాన్సువాడ, సెప్టెంబర్ 1 (బతుకమ్మ): బాన్సువాడ ఆరెకటి సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం కుల సంఘ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమం కోసం నూతన కార్యవర్గం సమష్టిగా పనిచేయాలని సభ్యులు ఆకాంక్షించారు.నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా వాన్కార్ నాగనాథ్, గౌరవ అధ్యక్షుడిగా గోగికర్ కాశిరామ్, ఉపాధ్యక్షుడిగా గోగికర్ నందురాజ్, ప్రధాన కార్యదర్శిగా కోయల్కర్ సాయినాథ్, కోశాధికారిగా కొతమిర్కర్ శ్రీనివాస్, ఉప కార్యదర్శిగా కొతమిర్కర్ సందీప్, ఉప కోశాధికారిగా వాన్కార్ సాయికిరణ్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం తరపున అధ్యక్షుడు వాన్కార్ నాగనాథ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేసి, సభ్యుల సంక్షేమం కోసం సమష్టిగా పనిచేస్తామని ఆయన తెలిపారు.అనంతరం కుల సంఘ సభ్యులందరూ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

## రాహుల్ గాంధీ పై కక్షపూరితంగానే కేసులు నమోదు

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి**



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ పై కక్షపూరితంగా ఎస్సి, ఎస్టీ కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నిజామాబాద్ డీసీసీ అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ పై నిరాధార ఆరోపణలు చేస్తూ, ఒక దళిత నాయకుడు మల్లికార్జున ఖర్గే వెళ్లిన స్థలంను శుభ్రం చేసి అవమానించిన బీజేపీ, దాని అనుబంధ సంస్థలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన రాహుల్ గాంధీపై ఇలా కేసులు పెట్టి వేదించడం అన్యాయమని బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ,రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్ గారు,పలు డివిజన్ల కార్పొరేటర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు, ఎస్టీ యూత్ కాంగ్రెస్, సేవాదళ్, ఫిషరీస్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, అర్బన్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు, మాజీ ఫ్లోర్ లీడర్ రాజేంద్ర ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.